

పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం

5 లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 28 ఏప్రిల్, 2024 | పేజీలు : 06

# వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలి

## మంత్రి శ్రీధర్ బాబు

**ప్రజాపక్షం/ ముత్తారం :** కాంగ్రెస్ అభ్యర్థి పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి శ్రీధర్ బాబు ప్రజలను కోరారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం, ముత్తారం, కేషనపల్లి, ఓడేడు గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..కాంగ్రెస్ అధిష్టానం మాజీ ఎంపీ వివేక్ కుమారుడు వంశీకృష్ణ కి ఎంపీ టికెట్టు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ పక్షాన పోటీలో ఉండడం జరిగిందనివంశీకృష్ణను భారీ మెజార్టీతో ముత్తారం మండల ప్రజలు గెలిపించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. మాట ఇచ్చి ప్రకారం ఇప్పటికే 5గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. వచ్చిన మూడు నెల్లలోనే ప్రభుత్వ పథకాలను అమలు చేయడంతో ప్రజలు ఆశ్చర్యపోతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.గత ప్రభుత్వం నిధులను దుర్వినియోగం చేసింది తప్పా.. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయలేదన్నారు. కాంట్రాక్టర్లకు ఇష్టారీతిన కాంట్రాక్టులు కట్టబెట్టి నిధులు రాష్ట్ర ఖజానాను దోచుకున్నారని అన్నారు. సంక్షేమపథకాల అమలులో కేసీఆర్ మాట తప్పారని తెలిపారు. అహంకారంతో ప్రవర్తించిన కేసీఆర్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.ప్రజాపాలనే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు రాష్ట్రంలో ఉన్న 17 లోక్ సభ స్థానాల్లో 14 పైగా స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంటుందన్నారు.పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కాకా కుటుంబానికి 70 ఏళ్ల అనుబంధం ఉందన్నారు. నాకు టికెట్ రావడంలో ఇక్కడి ప్రజల ఆశీర్వాదం ఉందన్నారు. ఎంపీ అభ్యర్థిగా తనను అత్యధికంగా ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.







# కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

## ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు పటేల్

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, కలిసిమెలిసి,సైనికుల్లాగా పనిచేసి,ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని,ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో,ఖానాపూర్,పెంబి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ కార్యకర్తలకు ఆయన పలు సూచనలు చేశారు.పార్టీ ఇన్చార్జి సత్తు మల్లేష్ మాట్లాడుతూ నాయకులు సమన్వయంతో పని చేసి,అటడుగు స్థాయిలో కూడా పార్టీని బలోపేతం చేసి,ఎన్నికల్లో భారీ మెజారిటీ వచ్చేలా చూడాలని,ఆయన పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం,వైస్ చైర్మన్ కావాలి సంతోష్,మాజీ ఎమ్మెల్యే రేఖ నాయక్,మైనార్టీ విభాగం జిల్లా ఇన్చార్జి జునేద్ మెమన్,పార్టీ జనరల్ సెక్రెటరీ షబ్బీర్ భాష,పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్,తోట సత్యం,గంగ నరసయ్య,షౌఖత్ పాషా,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వంశీకృష్ణను గెలిపించి రాహుల్ గాంధీకి కానుకగా ఇవ్వాలి

**ప్రజాపక్షం/కాసిపేట :** పెద్దపల్లి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీని గెలిపించి పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీకి కానుకగా ఇవ్వాలని చెన్నూరు ఎంఎల్ఏ వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎంఎల్ఏ వినోద్ వెంకటస్వామిలు అన్నారు. శనివారం కాసిపేట మండలంలోని కాసిపేట, ముత్యంపల్లి, కొండాపూర్, యాప, దేవాపూర్ గ్రామాలలో చెన్నూర్, బెల్లంపల్లి ఎంఎల్ఏ వివేక్ వెంకటస్వామి, వినోద్‌లు, పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీకి బహుమతిగా ఇవ్వాలని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కేవలం వంద రోజుల్లో అమలు చేసిందని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ప్రజలు ఆశీర్వదించాలని, యువ నాయకుడు వంశీ కృష్ణను పార్లమెంట్‌కు పంపి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ప్రాంతాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలను, రైతులను, కార్మికులను, విద్యార్థులను, యువకులను విస్మరించి ప్రజా వ్యతిరేక పాలన సాగించిందని, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బిజెపికి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి, చెన్నూరు, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నిత్య అన్నదానం ఎంతో గొప్పది... మంత్రి సీతక్క

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** నిత్య అన్నదానం ఎంతో గొప్పదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. శనివారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కాగజ్ నగర్ పట్టణానికి వచ్చిన సందర్భంగా మంత్రి సీతక్కకు సిర్పూర్ మాజీ ఎంఎల్ఏ కోనేరు కోనప్ప, సిర్పూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రావి శ్రీనివాస్‌లు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం కాగజ్ నగర్ బస్టాండ్ సమీపంలో కోనేరు కోనప్ప నిర్వహిస్తున్న కోనేరు నిత్య అన్నదాన సత్రాన్ని సందర్శించి సత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన సత్రానికి వచ్చిన వారికి మంత్రి సీతక్క భోజనం వడ్డించి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పదవులే ముఖ్యం అని భావించకుండా ప్రజా సేవకు అంకితం అయిన కోనేరు కోనప్ప నిత్య అన్నదానం చేయడం అభినందనీయం అని అన్నారు. పరిసర ప్రాంత ప్రజలు అన్నదాన సత్రాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/బోథ్ :** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఆ పార్టీ నాయకులు బోథ్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. 2001 వ సంవత్సరం ఏప్రిల్ 27వ తేదిన మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు సారథ్యంలో ఏర్పడిన పార్టీ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి వాటిని అమలు చేసిందని అన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్, రాఘవపేట గ్రామాలలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాల సభ్యులను కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన భూక్య శైలజ పాము కాటుకు గురై మృతి చెందగా పరామర్శించి సానుభూతి తెలియజేశారు. అలాగే రాఘవపేట గ్రామానికి చెందిన దుంపేట సంజీవ్ ఇటీవల మరణించగా వారి స్వగృహంలో పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు తోట సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రామ్ లక్ష్మణ్, గంగాధర్, బుచ్చన్న, రాజేందర్ రెడ్డి, విజయ్ తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** నేడు ఆదివారం రోజున 33 కేవి విద్యుత్ ప్రత్యేక మరమ్మత్తుల దృష్ట్యా మండలంలోని వివి రావుపేట, సిరిపూర్ ఫీడర్ల నందు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మల్లాపూర్, రాఘవపేట విద్యుత్ శాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా ఉదయం 7 నుండి 2.30 గంటల వరకు వివి రావుపేట మొగిలిపేట, రాఘవపేట సబ్ స్టేషన్ నందు విద్యుత్ నిలిపివేయబడుతుందని, ఇట్టి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలు రైతులు వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మండుటెండలో జొన్న రైతుల నిరసన



**ప్రజాపక్షం/బోథ్ :** మండుటెండలో జొన్న రైతులు నిరసన వ్యక్తం చేశారు. శనివారం బోథ్ మార్కెట్‌లో వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రభుత్వం జొన్న పంటను కొనుగోలు చేయనందుకు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈ ఏడాది వాతావరణం అనుకూలించి ఏకరానికి 25 నుంచి 30 క్వింటాళ్లు జొన్న దిగుబడి వచ్చిందని కానీ ప్రభుత్వం ఎకరానికి 8 క్వింటాళ్ల 85 కిలోలు మాత్రమే కొనుగోలు చేయడం సరికాదని అన్నారు.మిగితా పంట అమ్ముకోవడానికి దళారుల దగ్గర మోసపోతున్నామని అన్నారు. గత ప్రభుత్వం పోయిన ఏడాది ఎకరానికి 13 క్వింటాళ్లు కొనుగోలు చేసిందని పేర్కొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులను కాపాడుకుందాం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** మే డే స్ఫూర్తితో కార్మిక రక్షణ కోసం కార్మికులు పోరాడాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ పిలుపునిచ్చారు .శనివారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏఐటియుసి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా బుచ్చన్న మాట్లాడుతూ ప్రపంచ కార్మిక సంఘాలు 8 గంటల పనదినాలకై కదం తొక్కిన కార్మికులపై పెట్టుబడిదారులు, వారి గుండాలు పోలీసులు జరిపిన తుపాకీ తూటాల్లో ఎందరో నేలకొరిగారన్నారు. వారి రక్తం తడిసి ఎగరేసిన జెండానే ఎర్రజెండా అని , కార్మికుల రక్తంతో ఆవిర్భవించింది మే డే అని పేర్కొన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకం కండి.. పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప అని కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదంతో ఏఐటియుసి ముందుకు సాగుతుందన్నారు. కార్మిక హక్కులు కాపాడాలంటే పెట్టుబడి దారుల పాలనను అంతం చేద్దామని.. బిజెపిని ఓడిద్దాం.. దేశ రాజ్యాంగాన్ని కాపాడుకుందామని వారు పేర్కొన్నారు. దేశంలో మోడీ వచ్చిన తర్వాత కార్మిక వర్గం, రైతులపై దాడి చేయడం మొదలుపెట్టారన్నారు. పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ వేస్తూ నాలుగు కోడ్‌లుగా చేసి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేశారని, మూడు నల్ల చట్టాలు తెచ్చి అటు రైతులకు అన్యాయం చేశారని తీవ్రంగా విమర్శించారు. సమానపనికి సమాన వేతనం అమలు చేయాలని, గతంలో సుప్రీం కోర్టు చెప్పడం జరిగిందని, సుప్రీం కోర్టు తీర్పులు నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. మే డే దినోత్సవాన్ని వాడవాడలా కార్మిక లోకం పండుగలా చేసుకోవాలని కార్మిక లోకాన్ని కోరారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిలా కార్యవర్గ సభ్యులు జక్కుల ఆగయ్య, ఒర్సు కొమురయ్య, కెంసారం శ్రీనివాస్, ఎస్‌కె సుల్తాన్, దానవేణి రమేష్, మేకల కుమార్, సంపత్, సురేందర్ రెడ్డి, నడిగడ్డ సంపత్, పింగిరవి, అల్లపు బాలయ్య, బొంతల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ సమక్షంలో బిజెపిలో చేరికలు



**ప్రజాపక్షం/గంగాధర :** కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని వివిధ పార్టీల నాయకులు శనివారం బిజెపి మండల అధ్యక్షుడు కోల అశోక్ ఆద్వర్యంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బిజెపిలో చేరారు. వారికి బండి సంజయ్ బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గంగాధర మండలంలోని ఉప్పర మల్యాల, గర్శకుర్తి, గోపాల్‌రావుపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు చెందిన మాజీ సర్పంచ్, మాజీ వార్డు సభ్యులు, కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు దాదాపు 100 మంది బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారిలో గర్శకుర్తి మాజీ సర్పంచి కమటం రాయమల్లు, ఉప్పరమల్యాల ఉపసర్పంచ్ మోతె నరసింహారెడ్డి, మోతె శ్రీహరిరెడ్డి, బిఆర్ఎస్ చొప్పదండి యూత్ ఉపాధ్యక్షుడు, సుద్దాల వంశీకృష్ణారెడ్డి, రాసూరి సంజీవ్, టిఆర్ఎస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ బుల్లోడి సాయిరెడ్డి, గజ్జల లక్ష్మీపతి, గజ్జల సంప్, రాజమల్లు ముదిరాజ్, బుడిగ మహేష్, దాసరి శ్రీకాంత్, తూడి రమేష్ తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర మాజీ సర్పంచ్ రేండ్ల రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పంజాల ప్రశాంత్, రేండ్ల శ్రీనివాస్, అల్లా విజయేందర్‌రెడ్డి, ఆకుల మనోహర్, మండల ఉపాధ్యక్షులు గుండేటి మల్లేశం, మండల కార్యదర్శి దాసరి ఆంజనేయులు, దళిత మోర్చా మండల అధ్యక్షుడు తాళ్ల రాజశేఖర్, సుంకరి అనిల్, రాంగోపాల్ రెడ్డి, దూస లచ్చయ్య, సిరిమల్లె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత విద్వేషాల రెచ్చగొట్టే బిజెపిని తరిమికొట్టాలి



మండుటెండలో కాంగ్రెస్ నేత ఆకారపు భాస్కర్‌రెడ్డి నిరసన దీక్ష

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రధాని మోదీ, కాంగ్రెస్‌ను ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అంటూ కించపరిచే విధంగా బిజెపి ఎంపి అభ్యర్థి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శనివారం కరీంనగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆకారపు భాస్కర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఆవరణలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు మండుటెండలో వినూత్న నిరసన దీక్ష చేపట్టారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ,మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ భాస్కర్ రెడ్డికి పూలమాల వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సంధర్బంగా కవ్వంపల్లి మాట్లాడుతూ నరేంద్ర మోదీ మత విద్వేషాలను రెచ్చగొడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల సంపద ముస్లింలకు దోచిపెడుతుందని ఆరోపణ చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలను మోదీ, బండి ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. కార్యక్రమంలో నాయకులు కోడూరు సత్యనారాయణ, ఆరెపల్లి మోహన్ ,రోహిత్ రావు, కోమటిరెడ్డి పద్మాకర్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, రహమతుస్సేన్, చర్ల పద్మ, కర్ర సత్యప్రసన్న రెడ్డి, పులి ఆంజనేయులు, శ్రావణ్ నాయక్, మునిగంటి అనిల్ ,కొరివి అరుణ్ కుమార్, అబ్దుల్ రెహమాన్, వెన్న రాజమల్లయ్య, మడుపు మోహన్, రాజేందర్, లింగంపల్లి బాబు, కుర్ర పోచయ్య, ముల్కల ప్రవీణ్, విక్టర్ తదితరులున్నారు.

## కళాకారులకు ప్రశంస పత్రాలు అందజేత



**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని లక్ష్మాజిపల్లి గ్రామ కళాకారులచే గురువు జిల్లా ప్రధాన కార్యదర్శి అలివేలు సమ్మిరెడ్డి ఆద్వర్యంలో గత మూడు రోజులుగా వైభవోపేతంగా చిరుతల రామాయణం కావ్యాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులకు తెలంగాణ రంగస్థల కళాకారుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వంగ సుధాకర అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి నల్లగోని రమేష్ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి వీరెల్లి రామచంద్రారెడ్డి, జిల్లా డైరెక్టర్లు నల్లగోని తిరుపతి గౌడ్, బాల్సాని యాదగిరి, మండల అధ్యక్షులు దొంగల రాజయ్య, పడాల శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు పత్తి సమ్మిరెడ్డి, రవి, రంగస్థల కళాకారులు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/మెట్ పల్లి :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కార్మికుల తో కలిసి ఏఐటీయూసి అధ్యర్యంలో 138వ మేడే సందర్భంగా మే డే వాల్ పోస్టర్, కరపత్రాలు విడుదల చేశారు, అనంతరం ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకుడు ఎండి ఉస్మాన్ ఆయన మాట్లాడుతూ 4లేబర్ కోడ్ లు రద్దు చేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలి. మున్సిపల్ కార్మికులను అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలి. అలాగే గ్రామపంచాయతి కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి. గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి ఆటో, హమాలి, ట్రాన్స్పోర్ట్ కార్మికులను సమగ్ర సంక్షేమ చట్టానికి తేవాలి భవన నిర్మాణ కార్మికులకు 10 లక్షల ప్రమాద బీమా ప్రకటించాలి, 5000 పెన్షన్ చెల్లించాలి డిజిటల్ పెట్రోల్ నిత్యవసర ధరలపై జివిస్టి తగ్గించాలి ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ సెక్రటరీ రాంబాబు, మున్సిపల్ కార్మికులు శ్రీకాంత్, లక్ష్మణ్, మహేష్, రాజశేఖర్, శంకరమ్మ, గంగారం, సురష్, రాకేష్ పాల్గోన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** పదవ తరగతి పేపర్ మూల్యాంకనం విధుల్లో సెల్‌ఫోన్ ఉపయోగించారని ముగ్గురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి తిరిగి పునర్‌నియామకంలో ఇద్దరు ఉపాధ్యాయులను అదే పాఠశాలకు పునర్నియామకం చేపట్టి దళితుడైన వ్యాయామ ఉపాధ్యాయుడు పోతరవేని శ్రీనివాస్‌ను నగునూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు కేటాయించకుండా వీణవంక పాఠశాలకు బదిలీ చేయడాన్ని నిరసిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్, జిల్లా అధ్యక్షుడు కొంపల్లి సాగర్‌లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి పవన్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సంధర్బంగా టి.సురేష్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి పక్షపాత ధోరణితో కక్ష సాదింపు చర్యగా దళిత ఉపాధ్యాయుడిని నగనూరు పాఠశాలకు పునర్నియామకం చేపట్టకుండా వీణవంక పాఠశాలకు నియమించడం హేయమైన చర్య అని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఉన్నత కులాల వారికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకుని దళితుడి పట్ల పక్షపాత ధోరణి ప్రదర్శించాడన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని లేకపోతే కెవిపిఎస్ ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## వేసవి తరగతులు నిర్వహిస్తున్న కళాశాలలు గుర్తింపు రద్దు చేయాలి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** పదవ తరగతి ఫలితాలు రాక ముందే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పూర్తి చేసిన విధ్యార్థులకు నిబంధనలకు విరుద్ధంగా వేసవిలో మొదటి, రెండవ సంవత్సరం తరగతులు నిర్వహిస్తున్న నారాయణ, ట్రినిటీ, ఎస్ఆర్, రీసోనెన్స్, శ్రీ చైతన్య జూనియర్, ఆకాష్ కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ సంధర్బంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోనగిరి మహేందర్, బ్రాహ్మండ్లపల్లి యుగేంధర్ మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు అయిపోయిన వెంటనే ప్రభుత్వం ఎలాంటి అనుమతులు ఇవ్వకముందే మొదటి, రెండవ సంవత్సరం తరగతులను ప్రారంభించి విధ్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ఇంటర్మీడియట్ అధికారులు కళాశాలలపై చర్యల తీసుకోకపోవడం వలన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. విధ్యార్థులను మార్కులు, ర్యాంకుల కోసం ఇబ్బందులకు గురిచేయడం వలన విధ్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కళాశాలలపై విచారణ జరిపి కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని, అలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇంటర్ బోర్డు అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి తక్షణమే స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## కార్మికులు రక్షణ సూత్రాలు పాటించాలి

**ప్రజాపక్షం/కాసిపేట** : సింగరేణిలో వివిధ డిపార్ట్‌మెంట్‌లలో పని చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు, అధికారులు రక్షణ సూత్రాలను పాటిస్తూ ముందుకు సాగాలని బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం రఘుకుమార్ సూచించారు. శనివారం మందమర్రి ఏరియా కాసిపేట గని ఉద్యోగులకు రక్షణ సూత్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు సైతం ఎక్కువగా జరుగుతున్నందున ఇంటి నుండి బయటకు వచ్చే కార్మికులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని, ప్రతి కార్మికుడు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, గని కార్మికులు పాల్గొన్నారు.

## గడప గడపకు బిజెపి ప్రచారం

**ప్రజాపక్షం/బోథ్** : బిజేపి ఇంటింటి ప్రచారంలో భాగంగా బోథ్ పట్టణంలోని హనుమాన్ వాడ,10 వ బ్లాక్, గాంధీచౌక్, వీధులలో బిజేపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజేపి ప్రవేశ పెట్టిన పథకాలు, అభివృద్ధి పనులు, భారత ఖ్యాతి గురించి తెలియజేశారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజేపి అభ్యర్థి గోడం నగేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు జక్కుల వెంకటేష్, చిటికేశి వెంకటేష్, బారే బోజన్న, నల్ల గంగయ్య, సాయి రోహిత్ పాల్గొన్నారు.

## ఘనంగా మల్లారెడ్డి 14వ వర్థంతి



**ప్రజాపక్షం/సారంగాపూర్** : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో మాజీ ఉమ్మడి కరీంనగర్ గ్రంథాలయ చైర్మన్ స్వర్గీయ కొండ్రా మల్లారెడ్డి 14వ వర్థంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఉమ్మడి మండలంలో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొండ్రా రాంచందర్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు కొండ్రా సుబ్బారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నర్సింహ రెడ్డి, మాజీ సర్పంచ్ తోడేటి శేఖర్ గౌడ్, నాయకులు అంజిరెడ్డి, కొక్కు గంగారాం, కోటిరెడ్డి, బేర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుడి ఆత్మహత్య

**ప్రజాపక్షం/మందమర్రి** : మందమర్రి పట్టణంలోని ప్రాణహిత కాలనీలో మేడ మహేష్ (55) అనే సింగరేణి కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మద్యానికి బానిసైన మహేష్ కూర విషయంలో భార్య, కొడుకుతో శుక్రవారం గొడవ పడ్డాడు. దీంతో ఇంటి బయట కుటుంబ సభ్యులు ఉండగా గదిలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహ్యాత్య చేసుకున్నాడని తెలిపారు. ఘటనా స్థలాన్ని సిఐ శశిధర్ రెడ్డి పరిశీలించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నట్లు వెల్లడించారు.

## భారతీయ జనతా పార్టీ తోటే దేశానికి రక్షణ



**ప్రజాపక్షం/ జైపూర్** : దేశం సుభిక్షంగా ఉండాలంటే మూడవ సారి కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెర్రబెల్లి రఘునందన్ రావు అన్నారు. శనివారం మండలంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునందన్ రావు, జైపూర్ మండలం యువ నాయకులు దూట రాజ్ కుమార్, శ్రీపతి ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాలు అన్ని మతాలు అభివృద్ధి చెందాలంటే దేశంలోని ప్రజలు సురక్షంగా ఉండాలంటే భారతీయ జనతా పార్టీ మూడవసారి అధికారంకి రావాలని తెలియజేశారు. పెద్దపెల్లి పార్లమెంటు పరిధిలో కాక వెంకటస్వామి కాలం నుండి నేడు వివేక్ వెంకటస్వామి, వినోద్ కుటుంబం రాజకీయ వ్యాపారం చేస్తున్నారని, కాక కుటుంబం మాదిగ, నేతకాని సామాజిక వర్గాలకు చెందిన అనేకమందిని అణిచివేస్తున్నారని ఆరోపించారు. బలమైన నేతకాని సామాజిక వర్గం నుండి గోమాస శ్రీనివాస్‌కు భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ టికెట్ కేటాయించిందని, ప్రతి ఒక్కరూ గోమాస శ్రీనివాస్ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈనెల 30న 2000 మందితో వివిధ పార్టీలకు చెందిన నాయకులు మండలంలోని అనేక గ్రామాల నుండి భారతీయ జనతా పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని, చేరికల కార్యక్రమంలో బిజెపి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భూత్ అధ్యక్షులు, మండల నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు తప్పనిసరి వేయించాలి



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ రూరల్** : పెంపుడు కుక్కలు, వీధి కుక్కలకు రేబిస్ వ్యాధి సోకకుండా తప్పనిసరి టీకాలు వేయించాలని జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక అధికారి డాక్టర్ .ఎం. సురేష్ అన్నారు. ప్రపంచ పశు వైద్య దినోత్సవం పురస్కరించుకొని శనివారం మండల పశు వైద్యశాలలో కుక్కలకు ఉచిత రేబిస్ టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్య,పశు సంవర్ధక అధికారి డాక్టర్ ఎం. సురేష్ పెంపుడు కుక్కల యజమానులకు రేబిస్ వ్యాధి లక్షణాలు, వ్యాధి గుర్తింపు, చికిత్స గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీధి కుక్కల దాడి ఎక్కువగా ఉన్న ప్రస్తుత తరుణంలో రేబిస్ వ్యాధి ప్రబలకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ముందస్తుగానే కుక్కలకు టీకాలు వేయించడం ద్వారా రేబిస్ వ్యాధిని నియంత్రించవచ్చన్నారు. ప్రపంచ పశు వైద్య దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెల చివరి శనివారం ప్రపంచమంతటా జరుపుకుంటారని అన్నారు. మన చుట్టూ ఉండే పశుపక్షాదులను కాపాడుట ద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా పశు వైద్యుల ద్వారా కాపాడుకోవడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. పశు వైద్యులు పెంపుడు పశు జంతువులను, జంతు ప్రదర్శనశాలలోని జంతు జాతులను, అడవి జంతు జాతులను కాపాడుతూ పర్యావరణ సమతుల్యతలో భాగమవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ పి.శైలేందర్, అటెండర్ సి.హెచ్. సాయిలు, ఎమ్.ఎ జాఫర్, గోపాలమిత్రలు జమీర్, రమేష్ బాబు, వంశీకృష్ణ లు పాల్గొన్నారు.

## విద్యార్థులు సాంకేతికతపై పట్టు సాధించాలి




**ప్రజాపక్షం/ఆసిఫాబాద్** : ప్రస్తుత కాలంలో విద్యార్థులు సాంకేతికతపై పట్టు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో రోబోటిక్ సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం అన్ని రంగాలలో రోబోటిక్స్, డ్రోన్ ఉపయోగిస్తున్నారని, భవిష్యత్తులో విద్యార్థులు టెక్నాలజీ మీద నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. పాఠశాలలో కొనసాగుతున్న అటల్ టింకరింగ్ ల్యాబ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మూడు రోజుల పాటు రోబోటిక్స్, ప్రోగ్రామింగ్, ఎలక్ట్రానిక్ తో పాటు కోడింగ్ నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్షుడు భోనగిరి సతీష్ బాబు, కార్యదర్శి వేణుగోపాల్, ట్రస్మ జిల్లా అధ్యక్షుడు దేవభూషణం, రాష్ట్ర పరీక్షలు విభాగం సహాయ అధికారి ఉదయ్ బాబు, కమిటీ సభ్యులు సంతోష్, శ్రీనివాస్, మోర సాయికృష్ణ, దీపక్ కుమార్, శ్రీకాంత్ పాఠశాల ప్రధానాచార్యులు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## మేడే పోస్టర్ల విడుదల



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్** : శ్రీరాంపూర్ కాలనీలో 138వ మే డే దినోత్సవ సందర్భంగా ఎస్ఎస్‌సిడబ్ల్యాయు ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయంలో మేడే పోస్టర్లను ఆవిష్కరించారు. శనివారం ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర అధ్యక్షులు డి. బ్రహ్మానందం మాట్లాడుతూ 1886 లో అమెరికాలోని చికాగో కేంద్రంగా కార్మికవర్గం 8 గంటల పనిదినాన్ని కోరుతూ పారిశ్రామిక యాజమాన్యాలకు వ్యతిరేకంగా సమ్మెకు దిగారని పేర్కొన్నారు. అరెస్టులు, కేసులు, నిర్బంధం, చివరికి కాల్పులు కూడా ఆనాటి ప్రభుత్వం కార్మిక వర్గం పైన జరిపిందని అన్నారు. ఈ కాల్పులలో అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ప్రభుత్వం ఉరిశిక్షలు వేసిందని వారి త్యాగాల వల్ల కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నారని గుర్తు చేశారు. నాటి నుండి ప్రపంచ కార్మిక వర్గం మే ఒకటవ తేదీన పారిశ్రామిక వర్గ పోరాట దినంగా పాటిస్తున్నారన్నారు. కార్మిక వర్గం హక్కుల కోసం పోరాడి అమరులైన చికాగో అమరవీరులకు (కార్మికులకు) మే 1 న సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు విప్లవ జోహార్లు ( నివాళ్లను) అర్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, సురేష్, రాజేష్, రాంబాబు, అనిల్, సమ్మయ్య, శ్రీనివాస్, రాము, స్వామి, కవిత, మల్లేశ్వరి పాల్గొన్నారు.

## గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

**ప్రజాపక్షం/లోకేశ్వరం** : మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలో భాగంగా మండలంలోని పిప్రి గడ్చంద,రాజుర నగర్ గామాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణను ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వివరించారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరిగే ఆవకాశాలు ఉంటాయని వారు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, సోసైటీ అధ్యక్షుడలు రత్నాకర్ రావు, ప్రధాన కార్యదర్శి సోమ సుధీర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ముత్తగౌడ్, సాయన్న, సాయరెడ్డి, అనిల్, పటేల్, నాయకులు, తదితరులు ఉన్నారు.

## గెలుపే లక్ష్యంగా ముందుకెళ్దాం



**ప్రజాపక్షం/ముథోల్** : గతంలో లాగా బిఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేలా ఎంపీ అభ్యర్థి అయిన ఆత్రం సక్కు గెలుపే లక్షంగా ప్రతి ఒక్క సమన్వయంతో కలిసి పని చేద్దామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్ పిలుపునిచ్చారు.శనివారం ముథోల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాబోయే ఎన్నికల కొరకు కార్యకర్తలను దిశానిర్దేశం చేశారు.ఏ నాయకులు పార్టీని వదిలి వెళ్లిన నిరాశ చెందే అవసరం లేదని పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ అభివృద్ధిని ఆదరించిన ప్రజలు తమ వెంటనే ఉన్నారని గుర్తించుకోవాలని తెలిపారు.ఎవరెన్ని అవాంతరాలు సృష్టించిన బిఆర్ఎస్ ప్రస్థానం ఆగేది లేదన్నారు.బిఆర్ఎస్‌కు ఎందరో ప్రజల అండదండలు ఉన్నాయన్నారు. ఇక నుండి ప్రతి రోజు పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల మధ్యలో ఉండాలని సూచించారు. గెలుపే లక్షంగా అందరు సమన్వయంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండారి గంగాధర్, మాజీ సర్పంచ్ పోశెట్టి, నాయకులు, అశోక్, దిగంబర్, విట్టల్, షబ్బీర్ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి** : ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్ చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వేసవిని దృష్టిలో ఉంచుకుని మార్చి , ఏప్రిల్, మే నెలలకు ప్రత్యేకంగా సమ్మర్ అలవెన్స్ చెల్లించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విపరీతమైన ఎండలు కొడుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాలలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారని అన్నారు. ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలనే ఆలోచన తప్ప వారికి పని దగ్గర నీడ సౌకర్యం, మంచినీటి వసతి కల్పించడం లేదని, అలాగే పని ప్రదేశాలు దూరంగా ఉంటే రవాణా సౌకర్యం కల్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఉపాధి పనులు కల్పించడంతో పాటు కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి కూలీలకు మార్చి నెలలో 30 శాతం, ఏప్రిల్ నెలలో 35 శాతం, మే నెలలో 40 శాతం సమ్మర్ అలవెన్స్ వెంటనే చెల్లించాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.

## జాతరకు హాజరుకావాల్సిందిగా విప్ అడ్లూరికి ఆహ్వానం

**ప్రజాపక్షం / ధర్మపురి** : జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని జైన గ్రామంలో నిర్వహించనున్న శివపార్వతుల కళ్యాణ మహోత్సవ జాతరకు హజరుకావాల్సిందిగా కోరుతూ ప్రభుత్వ విప్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు శనివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎంపిటిసి కుంట సుధాకర్ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందించారు. జైన గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి మార్కండేయ దేవస్థానంలో ఈ నెల 29 సోమవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు.

## మంత్రి రాకతో గుంతల రోడ్లు పూడ్చివేత



**ప్రజాపక్షం/ముత్తారం :** మంథని , ఓడేడ్ ప్రధాన రహదారి ఇసుక లారీల రవాణా తో రోడ్లు గుంతలు గా మారి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులతో అటువైపు ప్రయాణం వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కానీ మంత్రి శ్రీధర్ బాబు మొట్టమొదటి సారిగా ముత్తారం మండలానికి శనివారం వస్తున్న సమాచారం తెలుసుకున్న అధికారులు గుంతలు గా మారిన మంథని ఓడేడ్ ప్రధాన రహదారి గుంతలను భారీ జెసిబి యంత్రంతో పూడ్చుడం పట్ల ప్రయాణికులు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి నాయకుల ముమ్మర ప్రచారం



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** కిష్టాపూర్ గ్రామంలో ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి వివరించి మోడీ క్యాలెండర్ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అదిలాబాద్ ఎంపీ అభ్యర్థి గోడం నాగేష్ ను కమలం గుర్తుకు ఓటు వేసి మరోసారి మోడీ ప్రధానమంత్రి కావాలని తెలియజేస్తూ బిజెపి పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు కైరి శ్రీకాంత్ గౌడ్,ముథోల్ జాయింట్ కో కన్వీనర్ పి.సుమన్, సాయికుమార్, శ్రీధర్, గణేష్, నవీన్ అనిల్‌లు పాల్గొనడం జరిగింది.

## ట్రాంజెండర్స్‌కు ఓటు హక్కు వినియోగంపై అవగాహన




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** మహిళ శిశు వికలాంగుల వయోవృద్ధులు,ట్రాంజెండర్స్ సంక్షేమ శాఖ,స్వీప్ నోడల్ ఆఫీసర్ డిఆర్‌డిఏ గారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని డిడబ్యూఓ కార్యాలయంలో ట్రాంజెండర్స్ కి ఓటు హక్కు,ఓటు వినియోగం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్డీవో విజయలక్ష్మి ,జిల్లా సంక్షేమ అధికారి నాగమణి ఇతర సిబ్బంది పాల్గొని ట్రాంజెండర్స్ వచ్చే పార్లమెంటరీ,ఇతర ఎలక్షన్స్‌లో తప్పక ఓటు హక్కును వినియోగించుకోవాలి అందుకూగాను ఓటు హక్కులేని వారు ఓటర్ నమోదు చేసుకోవాలని,ప్రతి ఒక్కరూ ఓటును బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మనీషా,ఇతర ట్రాన్స్‌జెండర్స్,జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ...అభివృద్ధిని ఆకాంక్షించే ఈశ్వరన్నను ఆదరించాలి



**ప్రజాపక్షం/ముత్తారం :** నాటి నుంచి నేటి వరకు అబద్ధాలు చెప్పి మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకులకు అలవాటుగా మారిందని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ విమర్శించారు. ముత్తారం మండలం రామకృష్ణాపూర్, సీతంపల్లి గ్రామాల్లో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు రాగానే ఆ పథకాలను అమలు చేస్తామంటూ మభ్యపెడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలు పార్లమెంట్ ఎన్నికల వరకు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ కుట్రలుచేస్తోందని, నాడు పథకాల పేరుతో అగం చేసినోళ్లే మళ్లా ఆగం చేసేందుకు వస్తున్నారని, ఓట్ల కోసం వచ్చే నాయకులను ఆరు గ్యారెంటీ పథకాల అమలుపై ప్రజలు నిలదీయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ రుణమాఫీని పార్లమెంట్ ఎన్నికల్లో వాడుకుంటూ అగస్టు 15కి వాయిదా వేశాడని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం అందించిన పథకాలనే కొనసాగిస్తున్నారని అన్నారు.

## నువ్వులలో సామూహిక ప్రథమ శ్రేణి క్షేత్ర దినోత్సవం



**ప్రజాపక్షం/ముత్తారం :** కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా వారి ఆధ్వర్యంలోసామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రంలో భాగంగా నువ్వులలో క్షేత్ర దినోత్సవం కార్యక్రమాన్ని ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామంలో జరిపారు. ఈ సంవత్సరం గాను సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రంలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో 50 ఎకరాలకు గానూ నువ్వుల విత్తనాన్ని JCS 1020 రకాన్ని ఈ యాసంగి సీజన్ పలు గ్రామాలలో పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ పిల్లి మృత్తిక శాస్త్రవేత్త మాట్లాడుతూ నువ్వుల పంట యాజమాన్యం మరియు సస్యరక్షణ గురించి రైతులకు వివరించడం జరిగింది,పత్తి పంట తీసిన తర్వాత భూమిని వృధాగా వదిలేయకుండా నువ్వుల పంటను సాగు చేయడం వలన రైతులకు కలిగే లాభాలను మరియు నువ్వుల దిగుబడిని రైతులకు వివరించారు. JCS 1020 రకం ఎకరాకు 5 నుంచి 6 క్వింటాళ్ల వరకు దిగుబడిని ఇస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంట మార్పిడి యొక్క ప్రాముఖ్యతను మరియు దాని యొక్క అవసరాన్ని రైతులకు తెలియజేయడం జరిగినది. విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ అండ్ హెడ్ డాక్టర్ ఏ శ్రీనివాస్ గారు కె వి కే యొక్క ప్రాముఖ్యత మరియు క్షేత్ర ప్రదర్శనలను రైతులకు ఎలా ఉపయోగపడతాయో వివరించడం జరిగినది అంతేకాకుండా నూనె గింజల యొక్క ప్రాముఖ్యత మరియు నూనె ఉత్పత్తిలో జరుగుతున్న కల్తీ ల గురించి రైతులకు చెబుతూ కెవికె అందిస్తున్న ఈ సేవలను వినియోగించుకొని మంచి లాభాలు సాధించాలని కోరారు. అనంతరం వివిధ నువ్వుల క్షేత్రాలను పరిశీలించి రైతుల యొక్క అనుభవాలను తెలుసుకోవడం జరిగినది. రైతు మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి కిల్లా వారు ప్రతి సంవత్సరం మెరుగైన నువ్వుల విత్తనాలను రైతులకు అందజేసి వారి యొక్క అభివృద్ధికి దోహదపడుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె హెడ్ డాక్టర్ శ్రీనివాస్, మృత్తిక శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ పిల్లి, డాక్టర్ అర్చన తో పాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## గ్రామాలలో బిఆర్ఎస్‌కు ప్రజల నుంచి మంచి ఆదరణ



**ప్రజాపక్షం/రామగిరి :** గ్రామాలలో బీఆర్ఎస్ కు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని నిరాడంబరుడు నిశ్వార్థ సేవాపరుడుయైన బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థియైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను అత్యధిక మెజారిటితో గెలిపించాలని కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్లమెంట్ ప్రచార కమిటీ సభ్యులు కోరారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ తగ్గలేదని, ప్రచార పర్వంలో ప్రజల నుండి లభిస్తున్న స్పందనే ఇందుకు నిలువెత్తు నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ పార్టీ కారు లోడుగానే ఉందని ఎప్పటికి ఖాళీ కాదని గుర్తుంచుకోవాలని ఇతర రాజకీయ పార్టీలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ఎంతో మంది ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఉన్నప్పటికీ ఒకే కుటుంబానికి మాత్రమే ఎంపీ టికెట్స్ దశాబ్దాల కాలంగా కేటాయిస్తూ.. కష్టపడ్డ వారిని విస్మరిస్తుందని ఎద్దేవా చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంపిపి రాచకొండ లక్ష్మీ రవి, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పిటీసి మేకల సంపత్ యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బాధ్రపు మల్లేష్, మాజీ ఏ.ఎం. సి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు, మాజీ సర్పంచులు తాటికొండ శంకర్, కొండ వెంకటేష్, ఆకుల గట్టయ్య, బీ. ఆర్. ఎస్ యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ లు పోలు దాసరి సాయి కుమార్, జాబు సతీష్, నాయకులు రాచకొండ రవి, నీలం శ్రీనివాస్, బొల్లపెల్లి శంకర్ గౌడ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లిలో వడ దెబ్బ నివారణ మందు పంపిణీ



**ప్రజాపక్షం/రామగిరి :** లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణకు ఉచిత హోమియో మందు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం జూలపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ నివారణకు హోమియో మందు లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ హోమియో మందును గోదావరిఖని లోని రమేష్ బాబు హోమియో డాక్టర్ గారి సౌజన్యంతో అందించడం జరిగిందని వడదెబ్బ తగలకుండా నివారణ లాగా ఇప్పుడు ఒకసారి వేసుకున్నట్లయితే నెల రోజుల వరకు రక్షింపబడతారన్నరు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ సానా రామకృష్ణారెడ్డి కార్యదర్శి నల్లవెల్లి శంకర్ సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చొడవరపు లింగమూర్తి , భూమయ్య పాల్గొన్నారు వడదెబ్బ నివారణకు హోమియో మందు పంపిణీ చేసినందుకు ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్ పాల్గొని అభినందించారు.

## వాటర్ ప్లాంట్ యజమానులు పరిశుభ్రత పాటించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** శనివారం రోజున మున్సిపల్ కార్యాలయంలో పెద్దపల్లి పట్టణంలోని అన్ని వాటర్ ప్లాంట్ యజమానులతో కమిషనర్ ఆకుల వెంకటేష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా వాటర్ ప్లాంట్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాటర్ ప్యూరిఫైడ్ చేసిన తర్వాతే ప్రజలకు అందించాలని వాటర్ క్యాన్లను శుభ్రంగా ఉంచుకోవాలని ,కాలం చెల్లిన వాటర్ క్యాన్లను మార్చాలని ,వేసవికాలంలో అధిక ధరలకు విక్రయించినట్లయితే చర్యలు తీసుకోబడతాయని ,మా మున్సిపల్ సిబ్బంది ద్వారా వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయడం జరుగుతుందని , పరిశుభ్రత పాటించని వాటర్ ప్లాంట్ లపై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు .ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్ సానిటరీ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

## తనిఖీలలో జప్తు చేసిన 23,61530 రూపాయల్లో, 13,14490 రూపాయలు విడుదల

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లా పరిధిలో తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన 23 లక్షల 61 వేల 530 రూపాయల్లో, 13 లక్షల 14 వేల 490 రూపాయలు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 23 లక్షల 61 వేల 530 రూపాయల నగదు జప్తు చేసి, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ,13 లక్షల 14 వేల 490 రూపాయల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించనందున 10 లక్షల 47 వేల 40 రూపాయల నగదు విడుదల చేయలేదని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నా మని, సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు పదిహేడు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటి వరకు 87 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా శ్రీమైగ్రాండ్ హోటల్‌ను సీజ్ చేయాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో కమిషనరేట్ ఏర్పడ్డ అనంతరం అసాంఘిక కార్యకలాపాలకు ఎలాంటి అవకాశం లేకుండా ఈ ప్రాంతం ప్రశాంతంగా ఉంటది అని భావించిన తరుణంలో శ్రీమయి గ్రాండ్ హోటల్లో పేకాటను టాస్క్ ఫోర్స్ పోలీసులు గుర్తించడం మరోసారి గోదావరిఖనిలో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నయి అనడానికి నిదర్శనంగా మారింది. బడాబడా హోటల్లు నిర్మిస్తూ పైకి హోటల్ గా నడిపిస్తున్నప్పటికీ కాసులకు కక్కుర్తి పడి శ్రీ మై గ్రాండ్ నిర్వాహకుడు తన హోటల్లో పేకాట ఆడడానికి ఆ హోటల్ నిలయంగా మార్చడం సరి అయింది కాదని అఖిల భారత యువజన సమాఖ్య(AIYF) జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య అన్నారు. సింగరేణి గోదావరిఖని ప్రాంతంలో అత్యధిక శాతం యువత ఉన్నందున ఇటువంటి చెడు వ్యసనాలు త్వరగా అలవాటు పడి గోదావరిఖని ప్రాంతంలోని యువత చెడిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున పోలీసు ఉన్నతాధికారులు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని శ్రీ మై గ్రాండ్ హోటల్ ను వెంటనే సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులపై పీడీ యాక్ట్ నమోదు చేయడం వల్ల గోదావరిఖని ప్రాంతంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఇంకేదైనా హోటల్ నిర్వాహకులు అవకాశం ఇవ్వాలన్న భయపడే పరిస్థితులు ఎదురు అవుతాయని అన్నారు. ఒకవేళ ఈ కేసును రాజకీయ లేదా వ్యాపారుల లాబింగ్ తో నీరుగారిచే ప్రయత్నం చేస్తే గోదావరిఖనిలో ఉన్న అనేక హోటల్లు ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేసే నిర్వాహకులు భయపడకుండా పోతారని కనుక మొదటిలోనే కఠినమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను కోరుతున్నట్టు సూర్య తెలిపారు .గోదావరిఖని ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీస్ యంత్రాంగం ఓవైపు నిర్విరామంగా కృషి చేస్తుంటే మరోవైపు శ్రీ మై గ్రాండ్ హోటల్ నిర్వాహకులు ఇలా అసాంఘిక కార్యక్రమాలను పెంచి పోషించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు జరిగిన పేకాట ఉదాంతంలో ఎంత పెద్దవారు ఉన్నా వెనకడుగు వేయకుండా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని తద్వారా ఇతరులకు కూడా భయం ఏర్పడుతుందని తెలిపారు.

# నేడు మండలంలో మంత్రి సీతక్క పర్యటన

**ప్రజాపక్షం/జైనూర్ :** మండలంలో ఆదివారం జిల్లా ఇన్చార్జి మంత్రి శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పర్యటిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ అబ్దుల్ ముఖిద్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి మొదట పట్నాపూర్ లోని శ్రీశ్రీశ్రీ సద్గురు పులాజీ బాబా సిద్దేశ్వర సంస్థను సందర్శించి పూజలు చేస్తారని, అనంతరం జైనూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఆశపల్లి గ్రామంలో మాజీ ఎంపిటిసి రాథోడ్ రమేష్ వినతి మేరకు గిరిజనేతరుల (నాన్ ట్రైబల్) సమస్యలు తెలుసుకోవడానికి ఆశపల్లి గ్రామాన్ని సందర్శిస్తారని, మంత్రి వెంట ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్, ఖనాపూర్ ఎంఎల్ఏ బొజ్జుపటేల్, ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణ, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్యాంనాయక్, జిల్లా నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు. మంత్రి పర్యటన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రోడ్డు వేశారు..
## విద్యుత్తు స్తంభాన్ని మరిచారు..



**ప్రజాపక్షం/పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన ఎదురుగా రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం ఉంది. వచ్చిపోయే వాహనదారులకు ఈ విద్యుత్ స్తంభంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. డబుల్ రోడ్డు నిర్మాణంలో విద్యుత్ స్తంభాన్ని తీసి రోడ్డు వేయాల్సి ఉండగా సదరు కాంట్రాక్టర్ విద్యుత్ శాఖ అధికారులు, ఆర్అండ్‌బి శాఖ అధికారులు నిర్లక్ష్యం వహించారు. విద్యుత్ స్తంభం తీయకుండానే రెండు వరుసల డివైడర్ రోడ్డును నిర్మించి చేతులు దులుపుకున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి కోట్ల రూపాయల నిధులు వెచ్చించినా వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రధాన రోడ్డుపై పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న వెంటనే తొలగించి సమస్యను పరిష్కరించాలని సంబంధింత అధికారులను కోరుతున్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన ఇంద్రకరణ్‌రెడ్డి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కి సంబంధించిన బీఆర్ఎస్ సోషల్ మీడియా టీమ్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి జిల్లా డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు అప్పాల గణేష్ చక్రవర్తి,గ్రంధాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం పట్టివేత

**ప్రజాపక్షం/కడెం :** పోలీస్ సిబ్బంది నమ్మదగిన సమాచారం మేరకు కడెం మండలంలోని నర్సాపూర్ గ్రామంలో వేల్పుల రాజన్న అనునతడి యొక్క కిరాణషాపు నుందు తనిఖీ నిర్వహించగ 13.5 లీటర్ల మద్యం పట్టుపడగా,దాని యొక్క విలువ సమారు 11,000/ రూపాయలు ఉంటుందని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కడెం ఎస్సై తెలిపారు.

# శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేస్తాం



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** డిసిసి క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం పీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ రెడ్డి,నిర్మల్ డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు విలేకరుల సమావేశం లో మాట్లాడారు.శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల సమయంలో ఏ రకంగా నైతే కష్టపడి పని చేసి అధికారంలోకి తీసుకొచ్చారో అదే రకంగా పార్లమెంట్ ఎన్నికలలో గెలుపునకు కృషి చేయాలి.శాసనసభ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన మూడు రోజుల నుండి అమలు చేయడం ప్రారంభించాం మహిళలకు ఉచిత బస్సు సర్వీసు, ఉచిత కరెంటు, 500కి గ్యాస్ సిలిండర్ విజయవంతంగా అమలు చేస్తున్నాం. ఆగస్టు 15వ తేదీలోగా రైతులకు రుణమాఫీ అమలు చేసి తీరుతాం,హరిష్ రావు జమ్మిక్కులు చేసి మాట్లాడుతున్నాడు. రెండు పర్యాయాలు 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పారు. రాష్ట్రంలోని ఏ ఒక్క గ్రామానికి కూడా,ఏ ఒక్క రైతుకు కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసిన దాఖాలాలు లేవు, కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా రైతులకు 65వేల కోట్ల రూపాయల రుణమాఫీని చేసింది, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఏవైతే హామీలను ఇస్తుందో వాటన్నిటిని చిత్తశుద్ధితో దేశవ్యాప్తంగా గతంలో అమలు చేసిన మాదిరిగా అమలు చేస్తాము, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతాం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, నిర్మల్ ఎపీపీ కొరిపల్లి రామేశ్వర రెడ్డి, జెడ్పిటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్, గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎర్రవోతూ రాజేందర్, మున్సిపల మాజీ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి,పట్టణ అధ్యక్షులు నందేడపు చిన్ను,మాజీ ఎంపీపీ సాదా సుదర్శన్, మాజీ ఏఎంసీ చైర్మన్ చిలుక రమణ,దిలావర్పూర్ పార్టీ అధ్యక్షులు సాగర్ రెడ్డి, అల్లూరి మల్లరెడ్డి, కౌన్సిలర్లు కత్తి నరేందర్, పత్తి విఘ్నతేజ, అడ్ప శ్రీకాంత్ పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల గొంతుక బిఆర్ఎస్ పార్టీ



కరీంనగర్ ఎంఎల్ఏ గంగుల కమలాకర్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** తెలంగాణ గడ్డమీద భూమి, నీరు ఉన్నంత సేపు కెసిఆర్ స్థాపించిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు మరిచిపోరని, తెలంగాణ చరిత్రను ఎవరూ తుడిపేయలేరని, తెలంగాణ ప్రజల గొంతుక బిఆర్ఎస్ పార్టీ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. శనివారం బిఆర్ఎస్ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సంధర్బంగా తీగలగుట్టపల్లెలోని తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావుతో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా గంగుల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి పారీని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 2001లో స్థాపించారని, పార్టీ ఏర్పాటు చేసి 23 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని తెలిపారు. కెసిఆర్ పోరాట పటిమ, పట్టుదలతో పార్టీ స్థాపించిన 13 సంవత్సరాల లోపు కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో అమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ అయిన రాష్ట్ర ఏర్పాటు కోసం ఆవిర్భవించిన పార్టీ బిఆర్ఎస్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాజకీయ కోణంతోనూ పదవుల ఆపేక్షతోనూ ఆవిర్భవించిన పార్టీ కాదని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీలో ఉండడం గర్వంగా ఉందన్నారు. తెలంగాణ చరిత్రను ఎవరూ తుడిపేయలేరన్నారు. దేశమంతా పార్టీని విస్తరింపజేయాలని పవిత్ర లక్ష్యంతో టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చారని, దేశమంతా సాగునీరు, వ్యవసాయం అభివృద్ధి చెందాలని కెసిఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలు, మనోభావాలు కాపాడేందుకు బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందన్నారు. తెలంగాణలో అభివృద్ధి సంక్షేమం ఇలాగే కొనసాగాలని, లేని పక్షంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు.

# 'స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామాకు హరీశ సిద్ధం'



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన ప్రకారం ఆగస్టు 15లోపు 6 గ్యారంటీలు అమలు చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు ఏ పద్దతిలో రాజీనామా చేయడానికి అయినా సిద్దంగా ఉన్నారని, హామీలు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజీనామా చేయించడానికి సిద్దమా? అని హుజురాబాదద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సవాల్ విసిరారు. శనివారం కరీంనగర్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మంత్రి కాగానే అహంకారం పెరిగిందని, మంత్రి హోదాలో కాకుండా మూర్ఖుడిలో మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో సబ్జెక్టు లేని సన్నాసి ఎవరన్నా ఉన్నారంటే అది కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఒక జోకర్, బ్రోకర్, తాగుబోతుఅని అన్నారు. హవాలా దందాలకు కేరాఫ్ అడ్రస్ అన్నా రు. ఎన్నికల సంధర్బంగా రేవంత్ రెడ్డి వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఇచ్చిన మాటను తప్పారని, మరోసారి ఆగస్టు 15 లోపు చేస్తామని చెప్పడంతో ప్రజల తరపున హరీష్‌రావు నిలబడి ఆగస్టు 15లోగా గ్యారెంటీలు అమలు చేస్తే రాజీనామాకు సిద్దమని అమరవీరుల స్తూపం వద్ద రాజీనామా లేక ఇచ్చారని, అమలు చేయకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడానికి సిద్దమా అని సవాల్ విసరడంలో తప్పేంటని ప్రశ్నించారు. టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్‌రావు, హుజురాబాద్ ఎంపిపి రాణిసురేందర్ రెడ్డి, పిఏసిఎస్ కొండాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రవీందర్‌రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 30న జమ్మికుంటకు సిఎం రేవంత్‌రెడ్డి రాక

**ప్రజాపక్షం/జమ్మికుంట :** కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు భారీ మెజార్టీతో గెలిపించాలనే లక్ష్యంతో ఏప్రిల్ 30న జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి ఒడితల ప్రణవ్ మైదానంలో బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి తొలిసారిగా జమ్మికుంట పట్టణానికి వస్తున్న సంధర్బంగా ఈ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రికి మద్దతు పలకాలని ఆయన కోరారు. బహిరంగ సబ విజయవంతం కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల వలె పనిచేయాని ప్రణవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెద సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య పాల్గోన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని మంత్రికి వినతి



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలో శనివారం పర్యటించిన రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ముత్తారం మండల జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ తరుపున కలిశారు. మండలంలోని జర్నలిస్టుల కు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ మంత్రి శ్రీధర్ బాబుకు ఈ సందర్భంగా జర్నలిస్టులు వినతి ప త్రాన్ని సమర్పించారు. ముత్తారం మండల పాత్రికేయులుగా గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నామని . సమస్యలపై నిర్భయంగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలుపుతూ ప్రజలను చైతన్యవంతులుగా చేసి అటు ప్రభుత్వానికి ఇటు ప్రజల సంక్షేమం కోసం అహర్నిషలు కష్టపడుతున్నామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామని ఇవ్వలేదని, గతంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మీరు మంత్రిగా ఉన్న సమయంలో మంథనిలో కొంతమంది విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని, అదే విధంగా ముత్తారం మండలంలోని దరియాపూర్ గ్రామ శివారులో సర్వే నంబర్ (143)లో ప్రభుత్వ భూమిలో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్ళు మంజూరు చేయించాలని ఈ వినతి ద్వారా మంత్రిని కోరారు. వినతి అందించిన వారిలో జర్నలిస్టులు బగ్గని రవీందర్, బయ్య లక్ష్మ ణ్, దేవరనేని శ్రీధర్ రావు, గడ్డం శ్రీధర్, పోలం చిరంజీవి, ఐలి సంతోష్ ఉన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని మచ్చ పేట, మైదం బండ, పోతారం, హరిపురం, ముత్తారం, ఓడేదు గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగేముత్తారం మండలంలోని మైదంబండ గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మంత్రి ని పూల మాల శాలువాతో సన్మానం చేశారు. అనంతరం రామగుండం మహాత్మా గాంధీ గురుకుల కళాశాల లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న హరిపురం గ్రామానికి చెందిన చెనవేన రిషిక కు 470 మార్కులకు గాను 463 మార్కులు రావడంతో మంత్రి శాలువాతో సన్మానం చేశారు. అయన వెంట లీడర్లు చొప్పరి సధానందం, దొడ్డ బాలాజీ, జగన్ మోహన్ రావు, మద్దెల రాజయ్య తో పాటు ఉన్నారు.

# పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం
## పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ డి. మల్లయ్య ఏ ఆర్ హెచ్ సి కెనాల్ నీటిలో మునిగి మరణించగా ఆయన భార్య హేమలత , కుమార్తె శ్రీజ లకి భద్రత ఎక్స్గ్రేషియా చెక్ 8లక్షలు మరియు గోదావరిఖని 2టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ గుండెపోటు తో మరణించిన బి. సోమరాజు హెడ్ కానిస్టేబుల్ భార్య శోభరాణి, కుమార్తె సాయి ప్రియలకు లకి భద్రత ఎక్స్గ్రేషియా 15,99,160 లక్షల చెక్ ను ఈ రోజు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ ) వారికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్, సూపరింటెండెంట్ సంధ్య పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి



**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం లద్నాపూర్ గ్రామమ నికి చెందిన రామిళ్ళ శేఖర్ శ్రీలత ఇటీవల వివాహం కాగానూతన వధూవరులను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శనివారం వధూవరుల ఇంటికి వెళ్లి ఆశీర్వదించాడు. మంత్రి వెంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్ మండల అధ్యక్షుడు రోడ్డ బాపన్న, వనం రామచంద్ర రావు, మంథని మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షుడు తొగరి చంద్రయ్య, అడ్డూరు ప్రవీణ్, పొట్ల శ్రీనివాస్, కాజీపేట ఓదెలు, రామిండ్ల రాజేందర్, అడ్డూరి నవీన్, వీర్ల పవన్, తాంద్ర ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

## రోడ్లమీద వడ్లుపోస్తే కేసులే..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** రోడ్లమీద వడ్లపోస్తే కేసులేనని ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ తెలిపారు.శనివారం కిష్టునాయక్ తండాకు చెందిన భూక్యనరేష్ పై కేసునమోదు చేశారు.వివరాల్లోకి వెళితే పోలీసులు తెలిపిన ప్రకారం రాజన్నపేట శివారులో వడ్లు ఎండపోసి రోడ్డుపై కుప్పలు కుప్పలుగా పోయడంతో ద్విచక్రవాహనానికి అడ్డుగా ఉండటంతో రాత్రి వేళల్లో యాక్సిడెంట్‌కు గురై తీవ్రప్రమాదాలకు గురైతున్నారు.ఇటీవల ఎర్పుల రాములు తనబైక్‌పై సాయంత్రం గొల్లపల్లికి వెళ్ళి తిరుగు ప్రయాణంలో వడ్లకుప్పలు రోడ్డుపై గమనించలేదు దీంతో తలకు తీవ్రగాయాలై ఆసుపత్రిలో చేరాడు.వడ్లకుప్పలు రోడ్డుపై పోయవద్దని చెప్పిన వినకపోవడంతో పోలీసులు రంగంలోకి దిగారు.కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంపి అభ్యర్థి వంశీకృష్ణ పర్యటన

**ప్రజాపక్షం/పెగడపల్లి :** జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ఆదివారం పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ పెగడపల్లి మండల అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్ తెలిపారు. ఉదయం 9 గంటలకు ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ నాయకత్వంలో పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ కూడలి వద్ద మండల స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వంశీకృష్ణతో పాటు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి హాజరవుతున్నారు. మండల కాంగ్రెస్ నాయకులు విజయవంతం చేయాలని కోరారు.

## ఎస్‌సి 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి సంఘం మద్దతు



**ప్రజాపక్షం/జమ్మికుంట :** ఎస్‌సి ఉపకులాల కార్పోరేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలం స్పందించి హామీ ఇచ్చిన నేపథ్యంలో ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి సంఘం శనివారం హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌ను కలిసి మద్దతు పలికింది. కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి సంఘం అధ్యక్షుడు, సమ్మయ్య తదితరులున్నారు.

# అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టిస్తున్న సిపి శ్రీనివాసులు

### తీరుమార్చుకొని వారి పై పిడియాక్ట్ అమలుకు జాబితా సిద్ధం




**ప్రజాపక్షం/ మంచిర్యాల క్రైం :** రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సిపిగా బాధ్యతలు చేపట్టిన నుండే సిపి శ్రీనివాసులు తనదైన ముద్ర వేసుకున్నారు. అక్రమార్కులకు విక్రమార్కుడిలా తనదైన శైలిలో దూకుడుగా వ్యవహరిస్తున్నారు. చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే సహించేది లేదని వారిపై ఉక్కు పాదం మోపేందుకు సిద్ధం అని తెలిపిన ఆయన అందుకు అనుగుణంగానే కమిషనరేట్ పరిధిలోని నేరస్తుల, పాత నేరస్తులపై నిఘా పెట్టి ఎప్పటికప్పుడు వారి సమాచారాన్ని సేకరిస్తున్నారు. నేరాల నియంత్రణకై నిరంతర నిఘా, నిత్యం వాహన తనఖీలు చేపట్టి నేర చరిత్ర కలిగిన వారి పై ప్రత్యేక దృష్టి సారించడంతో వారి వెన్నులో వణుకు పుట్టిస్తున్నారు. తన దైన వ్యూహంతో రామగుండం కమిషనరేట్ పరిధిలో ఉన్న రౌడి షీటర్, డిసి, కేడీలు, సస్పెక్ట్ ఉన్నవారిని ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు. తీరు మార్చుకొని వారిపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తుంది. కమిషనరేట్ పరిధిలో పూర్తి స్థాయి గంజాయి నిర్మూలనకై రామగుండం కమిషనరేట్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తు దృష్ట్యా పంట పొలాలను నాశనం చేస్తున్న నకిలీ విత్తనాల అక్రమ రవాణా, ఇసుక అక్రమ రవాణా, పేకాట రాయుళ్ళ పై, అక్రమ వ్యాపారస్తులను పూర్తి స్థాయిలో రూపు మాపేందుకు దాడులు చేపిస్తూ కఠినంగా వ్యవహరిస్తున్నారు. కమిషనరేట్ పరిధిలో ముఖ్యంగా అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న భూకబ్జాదారులపై నిఘా ఉంచి భూ కబ్జాలకు పాల్పడుతున్న వారి జాబితాను సిద్ధం చేసినట్లు సమాచారం. జీవితాంతం కష్టపడి భూమి కొన్న నిజాయితీపరులకు దొంగ పత్రాలు సృష్టిస్తూ పేదవారి జీవితాలను రోడ్డుపాలు చేస్తున్న ముఠాలా పై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేకంగా ప్రణాళికలు సిద్ధం చేసి ఇప్పటికే వారికి పలు హెచ్చరికలు జారీ చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజలకు నష్టం జరిగేలా వ్యవహరిస్తున్న వారికి చట్ట పరిధిలో శిక్ష తప్పదని ప్రకటించిన ఆయన అందుకు తగినవిధంగా అలాంటి వారిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేస్తున్నారు. సిపి శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో నేరాలు అదుపులోకి వచ్చాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# ఆ భూమి ఎవరిది?

### ధరణి రికార్డుల్లో ఇతర వ్యక్తుల పేర్లు
### తన భూములుగా అఫిడవిట్‌లో పేర్కొన్న వైనం
### ఎన్నికల సంఘానికి బిఆర్‌ఎస్ అభ్యర్థి వినోద్ తప్పుడు సమాచారం!!

**ప్రజాపక్షం/ కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ తన సొంతూరిలో ఇతర వ్యక్తి భూమిని తన భూమిగా ఎన్నికల అఫిడవిట్‌లో చూపించారు. ధరణి రికార్డులో ఇతర వ్యక్తుల పేర్లతో ఉన్న భూములను తన భూములుగా అఫిడవిట్‌లో పేర్కొని ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారం ఇచ్చినట్లుగా చర్చ నడుస్తోంది. అసలు ఆ భూములు ఎవరివి? తనవే అయితే ధరణి రికార్డుల్లో నమోదు కాలేదా? గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ధరణి రికార్డుల్లో ఆ సర్కారులో క్రియాశీలకంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్న వినోద్ కుమార్ పరిశీలించుకోలేదా? లేదా తప్పుడు సర్వే నంబర్లు ఇచ్చారా? ఆ భూములు తనవి కావా? అనే సందేహాలతో రాజకీయవర్గాల్లో జోరుగా చర్చనీయాంశమవుతోంది. అఫిడవిట్‌లో తన హిందూ అవిభాజ్య కుటుంబ ఆస్తి తన స్వగ్రామమైన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్లులో మొత్తం 15.20 ఎకరాలు ఉన్నట్లు చూపారు. సర్వే నెంబర్ 174,175/ఏ, 251/బి, 280/ఏ, 306, 307, 279/సి, 274,275/ఏ, 272/బి, 273/ఏ, 282/బి, 286/ఏలో ఈ భూమి ఉన్నట్లు ప్రకటించారు. అయితే ఇందులో పేర్కొన్న 251/బి సర్వే నెంబర్‌లో వినోద్ కుమార్ కుటుంబానికి ఎలాంటి భూమి లేకపోవడం గమనార్హం. ఆ నంబర్‌పై అదే గ్రామానికి చెందిన అప్పని పెద్ద సాంబయ్యకు 14 గుంటల భూమి ఉన్నట్లు ధరణి రికార్డులను బట్టి తెలుస్తోంది. అలాగే తనకు 286/ఏ సర్వే నెంబర్‌లో భూమి ఉన్నట్లు పేర్కొన్నారు. ధరణి రికార్డుల ప్రకారం ఏనుగల్లులో ఆ సర్వే నెంబర్ లేదు. కేవలం 286 సర్వే నెంబర్ ఉన్నప్పటికీ అందులో ఉన్న మొత్తం 1.15 ఎకరాల భూమి నగలక్ష్మి పేరిట నమోదయ్యింది. ఇలా తనకు సంబంధం లేని సర్వేనెంబర్లను అఫిడవిట్‌లో చేర్చి ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారం ఇవ్వడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### అసైన్డ్ భూములెలా?

ఏనుగల్లు గ్రామంలో 175/4 సర్వే నెంబర్‌లో 25 గుంటలు, 175/ఏ/4/1 సర్వే నెంబర్‌లో మరో 25 గుంటలు కలిపి మొత్తం 1.10 ఎకరాల అసైన్డ్ భూమి వినోద్ కుమార తండ్రి మురళీధర్‌రావు పేరిట కనిపిస్తోంది. మొదటి నుంచి భూస్వామ్య కుటుంబమైన మురళీధర్‌రావుకు గవర్నమెంటు ల్యాండ్ ఎలా అసైన్డ్ చేశారనేది తెలియాల్సి ఉంది.

# మేడేను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/ రామగిరి :** పాలకులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్యంగా ఉద్యమించుటకైమే ఒకటవ తేదీని శ్రామిక వర్గ పోరాట దినం మే డేను కార్మిక వర్గం విజయవంతం చేయలని ఐఎఫ్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అకుల వెంకన్న పిలుపునిచ్చారు. శనివారం రామగుండం ఆర్జీ 3 జిఎం ఆఫీస్ బాయ్స్ మరియు హౌస్ కీపింగ్ కాంటాక్ట్ కార్మికుల సెక్షన్ వద్ద సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అకుల వెంకన్న పాల్గొని మేడే ను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 1886 లో పని గంటలు తగ్గించాలని వేతనాలు పెంచాలని తదితర హక్కుల సౌకర్యాలకై కార్మిక వర్గం తిరుగుబాటులో భాగంగా అమెరికాలో చికాగో కేంద్రంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున సమ్మెలు బందులు నిరసనలు జరుగుతున్న క్రమంలో పాలకవర్గం వీరిపై అమానుషమైన కాల్పులు జరిపి కొంతమంది కార్మికుల ప్రాణాలను బలిగొన్నారని ఆనాటి నుండి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం కార్మిక చట్టాలు ఉనికిలోకి వచ్చాయి. కానీ నేటి పాలకవర్గం 8 గంటల పని కి బదులు 12 గంటల పని విధానం తీసుకురాబోతున్నదని అదేవిధంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల యొక్క వేతనాలు పెంచకపోగా మార్కెట్లో వంద రెట్లు ధరలు పెరుగుతూ పోతున్నాయి కాబట్టి కార్మిక వర్గం ఆనాటి కార్మిక వర్గ పోరాట స్ఫూర్తిని ఈ మేడే సందర్భంగా పునికి పుచ్చుకొని నేటి పాలకవర్గాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించుటకై ఈ మేడే సందర్భంగా ప్రతి కార్మికుడు ప్రతిజ్ఞ చేస్తూ ముందుకు సాగాలని ఈ మేడే సందర్భంగా కార్మిక వర్గానికి పిలుపునిస్తున్నాం అన్ని ఏరియాలో మేడేను విజయవంతం అయ్యేవిధంగా కార్మికులు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోహన్, సురేష్ సంజీవ్, అశోక్,కనకలక్ష్మి, రాధా, సరోజన, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న బెల్ట్ షాప్ లపై ఉక్కుపాదం

### సిరిసిల్ల డిఎస్‌పి చంద్రశేఖర్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాప్ యజమానులు బెల్ట్ షాప్ నిర్వహించే వారికి మందు విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవు ఈ నేపథ్యంలో సిరిసిల్ల డిఎస్‌పి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్ పి అఖిల్ మహాజన్. ఆదేశాల మేరకు సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో, పట్టణాల్లో ఉన్న బెల్ట్ షాప్ ల పై దాడులు నిర్వహించి 96 కేసులల్లో 4,60,623 రూపాయల విలువ గల 760 లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగిందని అన్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 109 కేసులల్లో 5,17,123 రూపాయలు విలువ గల 957 లీటర్ల మద్యం సీజ్ చేసి ఉక్కుపాదం మోపడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లోని ఇండ్లలో, హోటల్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, కిరాణా షాపులలో, ఇతర దుకాణాలలో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వైన్స్ యజమానులు కూడా నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# క్యాన్సర్ బాధితుడికి ఛత్రపతి శివాజీ యువసేన ఆర్థిక సహాయం



**ప్రజా పక్షం /రామగిరి :** క్యాన్సర్ బాధితుడు తోటపల్లి భూమయ్య కుకమాన్ పూర్ ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో 42 వేల రూపాయలను శనివారం అందజేసీ ఔదార్యం చాటుకున్నారు.కమాన్ పూర్ మండలం కేంద్రానికి చెందిన తోటపెల్లి భూమయ్య గొంతు నొప్పి తో కరీంనగర్ లోని ఆరోగ్య మల్టి స్పెషలిటీ హాస్పిటల్ లో చేరగా క్యాన్సర్ గా తేలగా, నాలుక తీసివేసి ఆపరేషన్ చేయాల్సింది గా డాక్టర్లు సూచించారు. దానికి రెండు లక్షల పైగా అవసరం కాగా, రజాక కుల వృత్తి చేసే నిరుపేద కుటుంబానికి చెందిన తోటపెల్లి భూమయ్య పరిస్థితి కీ చలించిన ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు, కార్యకర్తలు, బంధు, మిత్రులు అందరి నుండి సేకరించిన మొత్తం 42,000/ (నలభై రెండు వేల రూపాయలు) అతని వైద్యం ఖర్చులు నిమిత్తం భాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమం లో ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థపకులు జంగపెల్లి శ్రీనివాస్, అధ్యక్షులు జంగపెల్లి సతీష్, బీజేపీ నాయకులు మచ్చగిరి రాము, జంగపెల్లి అజయ్, ఛత్రపతి నాయకులు జంగపెల్లి శ్రీనివాస్, రవి, బొడ్డుపెల్లి రవి, తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక సాయం అందించిన ఛత్రపతి శివాజీ యువ సేన వారికి భూమయ్య కుటుంభం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.

# పెద్దపల్లి ఎంపి అభ్యర్థికి మద్దతుగా ప్రచారం



**ప్రజాపక్షం/పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నందగిరి రాంబద్రునిపల్లి గ్రామాలలో శనివారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు ఇంటింటి ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఉపాధి హామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.